# రాష్ట్రంలో చంద్రన్న పాలన
# చల్లని పాలన

- కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం
- ఎమ్మిగనూరు,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 24 (నవభూమి):** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రన్న ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి ని రెండు కళ్ళలాగా భావిస్తూ ఐదున్నర కోట్ల ప్రజలు ఆకాంక్షల నెరవేర్చాలని దృడ సంకల్పంతో ముందుకు పోతున్నారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు.మంగళవారం నందవరం మండల కేంద్రమైనా నందవరం లో 5వ రోజు .ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి, అనంతరం జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కుళాయిలు వేసే (పథకం నకు) పైలాన్ కు పూజా నిర్వహించి అనంతరం బస్టాండ్ దగ్గర ఉండే పంచాయతీ కార్యాలయ ఆవరణ నందు 5వ రోజు ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ మంచి ప్రభుత్వంతో మంచి రోజులు వచ్చాయి. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం మని, వృద్ధులకు 4 వేల పెన్షన్ అందించి వారి జీవితాల్లో సంతోషాన్ని నింపారని, మరోవైపు దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని దశలవారీగా నెరవేర్చి తీరుతామని తెలిపారు. వైసీపీ నాయకులకు రేపటితో ఐదేళ్లు పూర్తవుతుందని సూపర్ సిక్స్ పథకాలు చేయలేదని చెబుతున్నారు.. మన ప్రభుత్వం వచ్చి కేవలం 100 రోజులు మాత్రమే అయింది గుర్తు పెట్టుకొని మాట్లాడాలన్నారు. దశలవారీగా ఒక్కొక్కటి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత మా చంద్రన్న తీసుకుంటారని స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని ఏం చేశారు చెప్పాలని గత పాలకులను ప్రశ్నించారు. గతంలో తాను రైతుల కొరకు ఎమ్మిగనూరులో ఆర్డీయస్ ప్రాజెక్టును రెండు వేల కోట్లతో మంజూరు చేయించుకుని వస్తే గత వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరిట నాశనం చేసిందన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటారని, ప్రతి రైతుకు సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మండల టీడీపీ నాయకులు మాధవరావు దేశాయ్, రాజారావు దేశాయ్, పుష్పవతి, నాగరాజ్ గౌడ్, కాసింవల్లి, మండల కన్వీనర్ చిన్న రాముడు, గోపాల్,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే బీవీ







నవభూమి
జిల్లా అనుబంధం
25 సెప్టెంబర్,2024 బుధవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in

# సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను
# పరిష్కరించండి

యుఎస్ఎఫ్ఐ



**మైలవరం, సెప్టెంబర్24(నవభూమి):** రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ సందేపోగు ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సాంఘిక సంక్షేమ రాష్ట్ర కమిషనర్ లావణ్య వేణి కి వినతి పత్రం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీలు దాదాపు ఆరు నెలలు గడుస్తున్నా మంజూరు చేయకపోవడం వల్ల హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందటంలేదని కాబట్టి తక్షణమే పెండింగ్లో ఉన్న డైట్ చార్జీలను విడుదల చేయాలని,అదే విధంగా పెరిగిన నేటి ధరలకు అనుగుణంగా విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచి పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లో వర్కర్స్ లేక విద్యార్థులే వర్కర్స్ గా మారిన దుస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని,తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచి విడుదల చేయాలని,అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా వార్డెన్ మరియు వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని,శిధిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలు కూల్చి వాటి స్థానంలో ఆధునిక నూతన భవనాలు నిర్మించాలని,తద్వారా బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జాన్ బాబు, యు వై ఎఫ్ ఐ. రాష్ట్ర కన్వీనర్ కాసాని గణేష్ బాబు యుఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్యన్,అనిల్ కుమార్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాల్లో డిజే సౌండ్స్ తగ్గించాలి

**మాడుగుల సెప్టెంబర్ 25 నవభూమి** మాడుగుల మండలం లోని వినాయక నిమజ్జనం జరిగే సమయం లో డీజే సౌండ్స్ తగ్గించాలి అని మాడుగుల సబ్ ఇన్స్పెక్టర్ జి.నారాయణ రావు మంగళవారం తెలిపారు. వినాయక నిమజ్జన సమయంలో డిజే సౌండ్స్ ఎక్కువ పెంచడం వలన వృద్దులు గుండె సంబంధిత వ్యక్తులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం సమయంలో యువకులు మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నారని అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. అలాగే యువకులు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి అని సూచించారు. ఇకపై ఎవరైనా అతి వేగం తో వాహనాలు నడిపినఅసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున పెద్దలు మైనర్లకు వాహనాలు నడపడానికి సహాయ పడకూడదని తెలిపారు.



# 200 మంది వరద బాధితులకు దుప్పట్లు, చీరల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24, (నవభూమి):** కీ.శే మొవ్వ ఆశీర్వాదం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మొవ్వ సత్యనారాయణ (యూఎస్ఏ) ఆర్థిక సహకారంతో స్థానిక గాజులపేటలో 200 మంది వరద బాధితులకు సోమవారం దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ పులి అరుణకుమారి దాసు, సత్యనారాయణ కుటుంబ సభ్యులు మొవ్వ లీలా ప్రసాద్, ప్రసన్న, పులి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థకు లాభం వచ్చేలా పనిచేయండి - ఏఈ మధుబాబు

**కందుకూరు ఉమ్మడి ప్రకాశం జిల్లా నవభూమి:** విద్యుత్ లైన్ ఇన్ స్పెక్టర్ గా పని చేస్తున్న పెయ్యల సురేష్ ఉద్యోగ బాధ్యతలు మరువలేనివని వినియోగదారుల విద్యుత్ సమస్యలు పరిష్కరించడంలో ముందుండేవాడని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మధుబాబు కొనియాడారు. కందుకూరు డివిజన్ వలేటివారిపాలెం మండల విద్యుత్ శాఖ లైన్ ఇన్ స్పెక్టర్ గా పని చేసి ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల గ్రామానికి బదిలి అయిన సురేష్ కు ఏఈ ఆద్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఏఈ మధుబాబు మాట్లాడుతూ మండలంలో పని చేస్తున్న సిబ్బందిలో సురేష్ మంచి వ్యక్తని నిజాయితిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తని పేర్కొన్నారు. సురేష్ తో పాటు పని చేస్తున్న సింగనేనిపల్లి అసిస్టెంట్ లైన్ మ్యాన్ వై.పోలయ్య చేవూరుకు బదిలీ అయ్యారు.తమ ఉద్యోగ బాధ్యతలు ఎక్కడ పనిచేస్తున్న సంస్థకు లాభం తో పాటు సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అలాగే సిబ్బంది అందరూ కూడా ఉద్యోగ బాధ్యతలతో పాటు తమ ఆరోగ్యం కాపాడు కోవాలని కుటుంబీకుల తో సరదాగా సంతోషంగా సమయం గడపాలని సూచించారు.అనంతరం లైన్ ఇన్ స్పెక్టర్ పెయ్యల సురేష్ ను, పోలయ్య ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.





## వ్యవసాయ రంగ అభివృద్ధికి

# ప్రాధాన్యం: ఎమ్మెల్యే బీవీ

- ఆర్డీయస్ ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం
- పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 24 (నవభూమి):** రైతుల సంక్షేమం వ్యవసాయ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి అన్నారు.వరి సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా వారంలో ప్రతి మంగళవారం బుధవారం రోజుకు రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించాలని అగ్రికల్చర్ అడిషనల్ డైరెక్టర్ కృపారావు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, ఆధునిక పంటలపై రైతులు దృష్టి సాదించేల రైతులకు నూతన దిగుబడులపై అవగాహన కల్పించారు.నందవరం మండల పరిధిలో ముగతి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పించడం జరిగితుందన్నారు. అధికారులు రైతు వద్దకు వెళ్లి పంట పరిశీలనతో పాటు లోపాలు గుర్తిస్తారని, ఈ వివరాలు రాష్ట్రస్థాయి అధికారులు పరిశీలిస్తారన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో ఎమ్మిగనూరు రైతంగాన్ని ఆర్డీయస్ ప్రాజెకును పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ద్వారా అవగాహన రైతులకు కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, యు ఆర్ డి ఈశ్వరయ్య, వ్యవసాయ శాఖ అధికారి, వరలక్ష్మి, ఏవో స్రవంతి, సురేంద్ర, టిడిపి నందవరం మండల నాయకులు బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, మాధవరావు దేశాయ్, రైస్ మిల్ నారాయణరెడ్డి, మగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, మండల కన్వీనర్ చిన్న రాముడు, డిఆర్డిఏ వెలుగు సిసి చిన్నమ్మ, వివో ఏలు, మండల ఉన్నత అధికారులు, టిడిపి గ్రామ నాయకులు కొండారెడ్డి, వీరారెడ్డి, గిర్ని అంజినయ్య, తాయన్న, బోయ దస్తగిరి, నరసన్న,గడ్డమీద శీను, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

- చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**ఇబ్రహీంపట్నం , సెప్టెంబర్24(నవభూమి):** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ సచివాలయం పరిధిలో వడకపురపు లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్నారు.తన వైద్య చికిత్సలకు సంబంధించి ఆర్థిక సాయం మంజూరు చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వెంటనే స్పందించారు. సత్వరమే ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుంచి ఆర్థికసాయం మంజూరు చేయించారు.వడకపురపు లక్ష్మమ్మ కి రూ.63,672ల సాయం చెక్కు రూపంలో మంజూరు కాగా, ఆమె కుటుంబ సభ్యులకు కేతనకొండలో మంగళవారం అందజేశారు. చెక్కుతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన లేఖను కూడా వారికి అందజేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపి కేశినేని శివనాథ్ నివాసంలో ఉమ్మడి కృష్ణ జిల్లాల ఎమ్మెల్యేలు,ఎంపిలు సమావేశం

### నెలలో ఒకసారి సమావేశం కావాలని నిర్ణయం

### ఏకగ్రీవంగా కొన్ని తీర్మానాలు ఆమోదం



**విజయవాడ, సెప్టెంబర్ 24(నవభూమి):** ఉమ్మడి కృష్ణ జిల్లాలోని పద్నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, రెండు పార్లమెంట్ నియోజకవర్గ ఎంపిలు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ నివాసంలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో వరద సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కష్టానికి, చూపించిన చొరవకి, విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చూపించిన చొరవకు, వరద బాధితుల్ని ఆదుకునేందుకు ప్రకటించిన నష్టపరిహారానికి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా ధన్యవాద తీర్మానానికి ఆమోదం తెలిపారు. అలాగే దసరా సందర్భంగా కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహించబోయే నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లు గురించి చర్చించుకున్నారు. ఇక ఉమ్మడి కృష్ణ జిల్లాలోని సమస్యలు చర్చించుకునేందుకు ప్రతి నెల ఒకసారి సమావేశం కావాలని తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రజా సమస్యలతోపాటు, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై కూడా చర్చించుకోవటం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టం రఘురామ్, కృష్ణ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు, కొలికపూడి శ్రీనివాసరావు, తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కాగిత కృష్ణ ప్రసాద్, వసంత కృష్ణ ప్రసాద్,బోడే ప్రసాద్ , వర్ల కుమార్ రాజా, కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గుంతలు పడిన తారు రోడ్డులకు మరమ్మతులు చేపట్టని ప్రభుత్వం

**మాడుగుల సెప్టెంబర్ 25 నవభూమి** మాడుగుల మండలంలోని గుంతల పడిన ప్రధాన తారు రోడ్లకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ రోడ్లపై ప్రయాణం సాగించడానికి వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మాడుగుల మండలంలోని గరికబంధ గిరిజన గ్రామం నుండి కాశీపురం ఎంకోడూరు సురవరం ఘాటు రోడ్డు ముకుందపురం వరకు ఉన్న పాడేరు రోడ్డుకు పెద్దపెద్ద గుంతలు పడి శిథిలమై ఉంది. ఈ రోడ్డుపై నిత్యం పాడేరు నుంచి విశాఖకు విశాఖ నుంచి పాడేరు కు చెందిన బస్సులు ఇతర వాహనాలు ప్రయాణం సాగించడానికి ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. గత ప్రభుత్వం ఈ రహదారులు మరమ్మతులు చేపట్టడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించాయని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వమైనా శిథిలమైన గుంతల పడిన రహదారులను మెరుగుపరచాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.



### 74 ఏళ్ళ వయసులో సీఎం చంద్రబాబు ప్రజల కోసం

# ఎంతో కష్టపడుతున్నారు

- వరదల కారణంగా కొటికలపూడి పొలాల్లో మేట వేసిన ఇసుక దిబ్బల తొలగింపునకు కృషిచేస్తా
- కొటికలపూడిలో 'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
- జగన్ నిర్వాకం వల్ల ఏపీ అప్పుల ఊబిలో కూరుకుపోయింది
- ఒక్కొక్కటిగా హామీలను పట్టాలెక్కిస్తున్నారు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24(నవభూమి):** 74 ఏళ్ళ వయసులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎంతో కష్టపడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి ఘనంగా స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ నిర్వాకం వల్ల ఏపీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. కానీ దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో మహాకూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా హామీలను పట్టాలెకిస్తుందన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండరుల పథకం అమలు చేస్తామన్నారు. వరదల కారణంగా కొటికలపూడి పొలాల్లో మేట వేసిన ఇసుక దిబ్బల తొలగింపునకు కృషిచేస్తానన్నారు. కొటికలపూడి గ్రామంలో ఎన్యూమరేషన్ పూర్తయిన వెంటనే ప్రభుత్వం నుంచి వరద బాధితులకు నష్టపరిహారం పంపిణీ చేస్తామన్నారు. ఎవరూ అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం వరద బాధితులను ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. నష్టపరిహారం కూడా అతి త్వరలోనే చెల్లిస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో 20 రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాలలో సేవలు అందించడానికే సరిపోయిందన్నారు. ఇప్పటికే పేదల పింఛన్ల సొమ్మును ఇచ్చిన మేరకు పెంపుదల చేసి అందిస్తున్నామన్నారు. ఇది మంచి ప్రభుత్వం అన్నారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆశీస్సులతో, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం పురోగతి సాధిస్తుందన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), , బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) , ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడుగా మస్తాన్ వలి



**కావలి, నెల్లూరు జిల్లా, నవభూమి :** ఉపాధ్యాయ వృత్తి తో పాటు మంచితనం క్రమశిక్షణకు మారుపేరు గల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు ఎన్ సి సి ఆఫీసర్ మస్తాన్ వలి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా సెప్టెంబర్ 5వ తేదీ అవార్డు పొందు కోవడం చాలా సంతోషంగా ఉందని హెచ్ఎం సుబ్బారావు తెలిపారు. కావలి పాతూరు లోని పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మస్తాన్ వలీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా స్థానిక పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాటశాల నిర్వాహణ కమిటీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం సుబ్బారావు మాట్లాడుతూ తనకు ఇచ్చిన పనిని నిబద్ధతతో పూర్తి చేస్తాడని తనవల్ల మా పాఠశాలకు మంచి పేరు ఉందని ఇలాంటి వారిని గౌరవించి సన్మానించుకోవడం మంచిదని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వెంకట రవణమ్మ మాట్లాడుతూ పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించే ఉపాధ్యాయులు ఉండటం వల్ల ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, మస్తాన్ వలీ వంటి ఉపాధ్యాయులు మా పిల్లలను సబ్జెక్టులో నైపుణ్యులుగా తీర్చిదిద్దుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు రోశయ్య, మధుసూధన్,రమేష్,ధయాలత, సునందిని, శిరీష, రాజేశ్వరి, కృష్ణవేణి,పద్మ తులసి, ప్రసూన్న,సుజాత, సరళ కుమారి,మనోహర్, లక్ష్మి ప్రసూన,సుజాత మాట్లాడుతూ మస్తాన్ వలీ చదువుకున్న రోజుల్లో కష్టపడి చదివే వారిని, సమయాన్ని పోనివ్వకుండా సద్వినియోగం చేసుకుని ఉపయోగించుకుని నాకెందుకులే అని అనుకోకుండా ప్రతి విద్యార్థి పట్ల బాధ్యత తీసుకుని వారి చదువులతో పాటు వారి ఆహారము విషయములో జాగ్రత్తలతో పాటు మధ్యాహ్న భోజనము తప్పకుండా చేయించే వాడిని అభినందించారు. మస్తాన్ వలీ ధరించే డ్రెస్ దగ్గర్నుంచి ఏది ఆయనకు పేరు పెట్టలేరని మంచి మర్యాద పద్ధతి గల ఉపాధ్యాయుడని ఎన్ సిసి ఆఫీసర్ గా కూడా అనేక మంది విద్యార్థులను క్రమశిక్షణలో నడిపించి దేశ సేవలకు ఉపయోగపడేలా శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడని, చివరకు వారి ఇద్దరి బిడ్డలను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివించాడని గుర్తు చేస్తూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎస్ఎంసి కమిటీ మెంబర్ పెయ్యల శ్యాం బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విషయంలో తమ బిడ్డలుగా బావించి చదువుతో పాటు మంచి విలువలను నేర్పుతున్నాడని, మస్తాన్ సార్ అంటే ప్రతి విద్యార్థికి ఒక అభిమానమని పేర్కొన్నారు. ఆయన క్లాసులు విని సబ్జెక్టు నేర్చుకోవడం కోసమే చాల మంది విద్యార్థులు పాఠశాలలకు వచ్చేవారని శ్యాంబాబు తెలిపారు. ఇలాంటి మంచి ఉపాధ్యాయులను సన్మానం ద్వారా గౌరవించడం మంచి సాంప్రదాయమని తెలిపారు. అనంతరం మస్తాన్ వలీని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి సహాయకులు వెంకటేశ్వర్లు, పూర్వపు విద్యార్థి మహేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇది మంచి ప్రభుత్వం - గన్నే



**విజయవాడ, సెప్టెంబర్24(నవభూమి):** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ నైజాం గేట్ నందు కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ వివరించేలా " ఇది మంచి ప్రభుత్వం" ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా), రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎం ఎస్ బేగ్ ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ...ఐదేళ్లలో అరాచక ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అధోగతి పాలైన చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులందరూ పింఛన్ నాలుగు వేల రూపాయలకు పెంచడంతో పాటు దివ్యాంగులకు 6వేలు, పూర్తిగా మంచం లోనే ఉన్న వారికి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా నెలకు 15 వేల రూపాయలు అందిస్తున్న మంచి ప్రభుత్వమని,నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ,ప్రజలే భారాన్ని మోపిన చెత్త పన్ను రద్దు, ప్రజా ఆస్తులకు రక్షణ లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ,కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర రాజధాని నిర్మాణానికి, పోలవరానికి నిధులు సాధించామని.దేశానికి , రాష్ట్రానికి కూటమి ప్రభుత్వంతోనే మంచి జరుగుతుందని ఆయన అన్నారు.అలాగే తిరుమల శ్రీవారి పట్ల అపచారం చేసిన ద్రోహులను చట్టప్రకారం చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది తెలిపారు.

## పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా శాంతి పూజ

### శాంతిపూజలో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు,అక్కల గాంధీ

**ఇబ్రహీం పట్నం, సెప్టెంబర్ 24(నవభూమి):** కలియుగ ప్రత్యకదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అమృతతుల్యమైన దివ్యప్రసాదం తిరుమల తిరుపతి లడ్డూ పవిత్రత పునరుద్ధరణకు 11 రోజులు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సంఘీబావం తెలిపారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం నిర్వహించిన శాంతి పూజలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , జనసైనికులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## క్రీడాకారులు జాతీయస్థాయి

# విజయం రాణించాలి

- స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రారంభోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు
- క్రీడాకారులు జాతీయస్థాయి విజయం రాణించాలి









**ఉప్పలగుప్తం (నవభూమి)** అమలాపురం నియోజకవర్గ స్థాయి బాలికల మరియు బాలుర ఆటల పోటీలు మరియు సెలక్షన్స్ పోటీలు మంగళ వారం గొల్లవిల్లి ఉన్నత పాఠశాలలో గేమ్స్ ప్రారంభోత్సవానికి అమలాపురం శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ క్రీడాకారులు ఎంతో పట్టుదలతో ఉన్నారని, జాతీయస్థాయి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా క్రీడాకారులు అభినందించారు, అంతేకాకుండా ఎస్సీ యానం టూరిజంలో జాతీయస్థాయి బీచ్ వాలీబాల్, త్వరలో పెట్టబోతున్నామని నియోజకవర్గస్థాయి అంబేద్కర్ ఫూలే, ఆశయాలతో, క్రీడ పోటీలు ఏర్పాటు చేయడానికి ఉపాధ్యాయులు నియోజవర్గం ప్రజలు నాయకులు సిద్ధంగా ఉన్నారని కొనియాడారు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఈ ల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, క్రీడారంగంలో విద్యార్థులు ముందుకు వెళ్లాలని, జాతీయస్థాయి రాణించాలని అవార్డులు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు ,పెచ్చెట్టి చంద్రమౌళి దేశంశెట్టి వెంకట లక్ష్మీ నారాయణ బీసీ సెల్ గుత్తుల నాగేశ్వరరావు మండల అద్యక్షులు అరిగెల నానాజీ , జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయురాలు,లంకరాణి,పీ వీ టీఆర్గనైజింగ్ సెక్రెటరీ గొలకోటి పనింద్ర ,విద్యా కమిటీ చైర్మన్ వాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ మధుర సుజనా, రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షులు గనిశెట్టి అరవింద్ , జడ్పిటిసి గడ్డం సంపత్ రావు, సర్పంచ్ జొన్నాడ దర్గా చిన్ని, వానపల్లి పాలెం సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు, సన్నవిల్లి సర్పంచ్, చిక్కం పెదబాబు, కడిమి చిన్నవరాజు,ఎం సీతారాములు,మంచెం బాలకృష్ణ, గొల్ల కోటి సత్తిరాజు, గుత్తాల సుభాష్ చంద్రబోస్, పెయ్యిలదుర్గ రావు, రవణం మధు, చిక్కం ఉమేష్, మధుర నరసింహ మూర్తి,చీకట్ల ఏసు, సలాది నాగరాజు, చిక్కం భీముడు, గాలి దేవర సురేష్ , అర్ధాని శ్రీనివాసరావు, ధోనిపాటీ అశోక్, పీఈటీలు, కే నాగేశ్వరరావు, బిఎస్ఎన్ మూర్తి, ఎంజి రామోజీ, కె ఈశ్వరరావు, కే మధు, వై సంజీవయ్య, డి సరస్వతి, పి వినాయకుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మెగా మెడికల్ క్యాంపు ఎంపికైన

# లబ్ధిదారులకు 78 కళ్ళజోళ్ళు ఉచితం

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి గ్రామపంచాయతీ సింగరాయపాలెం జంపన సూర్యనారాయణ రాజు 23వ వర్ధంతి సందర్భంగా కుమారుడు జంపన సూర్యనారాయణ రాజు మెమోరియల్ జకర్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ లయన్ జంపన సుమన్ వర్మ సహకారంతో మెగా మెడికల్ క్యాంపులో కంటి సమస్యను గుర్తించిన 78 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గంటి హరీష్ మాధుర్ బాలయోగి చేతుల మీదుగా కళ్ళజోళ్ళ అందించడం జరిగింది. హరీష్ మాధుర్ బాలయోగి మాట్లాడుతూ ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు మరింత సేవలు అందజేయాలని దానికి ఆయన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది. ట్రస్ట్ ఆర్గనైజర్ సుమన్ వర్మ మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల్లో ఎటువంటి వైద్య సహాయం అవసరమైన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశంశెట్టి లక్ష్మీనారాయణ, గుత్తుల నాగేశ్వరరావు, మంచెం బుజ్జి,కంకటాల రామం, పేయ్యల తిరుమలరావు, శీలం భాస్కరరావు మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.





# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై ఎమ్మెల్యేలకు వినతి

### వినతి పత్రం అందించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 24 (నవభూమి):** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నందవరం ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బుజ్జి బాబు, పోతప్ప, వినతిపత్రం అందజేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నందవరం మండల కేంద్రంలో మంగళవారం జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతిరాజు, భాస్కర్, దేవా సాయం, మత్తయ్య నరసింహులు, దుబ్బన్న,

# ఆధునిక వ్యవసాయమే రైతులకు మేలు




**ధర్మవరం, సెప్టెంబర్ 24 (నవభూమి)** అద్దంకి మండలంలోని ధర్మవరం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి వ్యవసాయ సహాయ సంచాలకులు ధనరాజు పాల్గొని మాట్లాడారు. ఆధునిక పద్ధతిలో వ్యవసాయం ద్వారా రైతులు లాభాలు పొందవచ్చు అని అన్నారు. అనంతరం ఏవో కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ సాంకేతికతో డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగు మందుల పిచికారి చేయవచ్చని అన్నారు. ఈ విధానానికి ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు. పంటలో చెడ పేడలు లేనప్పుడు అనవసరంగా పురుగుమందులు వాడొద్దని వెంకటకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయ సంచాలకులు మోహన్ రావు, సర్పంచ్ చవాల కళ్యాణి, బొమ్మనంపాడు వెటర్నరీ డాక్టర్ అశోక్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసమే పొలం పిలుస్తోంది కార్యక్రమం

**మేదరమెట్ల, సెప్టెంబర్ 24 (నవభూమి)** మేదరమెట్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సీజన్ లో పంటల సాగుకు తీసుకోవలసిన సంరక్షణ చర్యలను గురించి ఆయన రైతులకు వివరించారు. సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని ఏవో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ అధికారులు సంతోష్, కీర్తి, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు చెక్కుల ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన





**ఒంగోలు, సెప్టెంబర్ 24, నవభూమి :** జిల్లా ప్రధాన కేంద్రంలోని టుబాకో యార్డ్ కు పొగాకు చెక్కుల లోడుతో వస్తున్న ట్రాక్టర్ల డ్రైవర్లకు రవాణాశాఖ అధికారులు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. జిల్లా రవాణాశాఖ కమీషనర్ ఆర్. సుశీల ఆదేశాల మేరకు ప్రమాదాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విధులలో భాగంగా ఎంవిఐ కిరణ్ ప్రభాకర్ మంగళవారం పొగాకు ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లకు పక్కన వున్న డోర్ లు తీసి చెక్కులతో నింపడం వలన ప్రమాదాలు జరుగుతాయని సూచించారు. సీజన్‌లో నిత్యం కొన్ని ట్రాక్టర్లు రెండు వైపులా డోర్లు తీసి పొగాకు చెక్కులు లోడు చేసుకుని రోడ్డులో అడ్డంగా వెళ్ళడం గమనిస్తూనే వుంటాము. వీటివలన వెనుక నుండి వెళ్ళే వాహనాలకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వుంటుందని ఆయన తెలిపారు. ఎదురుగా వస్తున్న వాహనదారులకు కూడా ఒక్కొక్క సారి దగ్గరకు వచ్చిన తరువాత చూసి తప్పుకోలేని సందర్భంలో ప్రమాదాలకు గురి అవుతారని అయన తెలియజేశారు. అంత లోడు చేసుకుని కొందరు పాటలు పెద్ద సౌండ్ పెట్టుకుని వెళుతున్నారని, వెనుక నుండి వచ్చేవారు హారన్ మ్రోగించినా వినిపించుకోలేరని, ఇలాంటి పరిస్థితులలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువని ఆయన వివరించారు. ట్రాక్టర్ల సైడ్ డోర్లు తీసి పుగాకు చెక్కులు లోడు చేయడమే కాకుండా కొందరు సెల్ ఫోన్లో మాట్లాడుతూ వెళుతున్నట్లు సమాచారం వచ్చిందని అది మంచి పద్దతి కాదని ఆయన హెచ్చరించారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా వుండాలని ఆయన సూచించారు.

# ఈరన్న దేవస్థాన కార్యనిర్వహాణాధికారిగా

### ఎం.విజయ రాజు బాధ్యతల స్వీకరణ

### భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తా... కార్యనిర్వహాణాధికారి ఎం.విజయ రాజు

**కౌతాళం, సెప్టెంబర్24(నవభూమి న్యూస్):** మండలంలోని నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన ఉరుకుంద దేవస్థాన డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహాణాధికారిగా ఎం.విజయ రాజు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఇక్కడ పని చేసిన ఈవో వెంకటేష్ బదిలీ పై విజయవాడ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు.



# చెకుముకి సైన్ సంబరాలు 2024 పోస్టర్ ఆవిష్కరణ






**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 24 :** జన విజ్ఞాన వేదిక ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక దోహదపడిందని బాపులపాడు మండల జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు వీరమాచినేని సత్య ప్రసాద్ అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు వలన విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం అలవాటు అవుతుందని, శాస్త్ర విజ్ఞానం అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకత తెలుస్తుందని, ప్రతి ఒక్కరూ చెకుముకి పత్రికను చదువుకోవాలని అధ్యక్షులు విడిఎస్ ప్రసాద్ అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ ఈనెల 25న పాఠశాల స్థాయి, మండల స్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల 8, 9, 10వ తరగతిలో ఒక జట్టుగా ఏర్పడి పాఠశాల స్థాయిలో పాల్గొనాలని ఇప్పటికే ప్రశ్నాపత్రాలు వివిధ పాఠశాలకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెలమర్తి రవిబాబు, మండల కార్యదర్శి దొనే శ్రీహరి, మానవత సభ్యులు దయాల ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు ఎమ్మెస్సార్ ప్రసాద్, పూర్ణ చంద్ర ఆచార్యులు, జి గోవర్ధన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ సభ్యుడిగా పివిజి కుమార్

**మాడుగుల సెప్టెంబర్ 25 నవభూమి** ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ సభ్యుడి గా మాడుగుల నియోజక వర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ పి.వి.జి.కుమార్ ను ప్రభుత్వం నియమించింది. ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్‌లో రాష్ట్రం నుంచి 10 మంది సభ్యులను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వం ప్రకటించిన 10 మంది లో ఆయన కూడా ఒకరు. గతం లో ఈయన సతీమణి సత్యవతి చీడికాడ జడ్పీటీసీ సభ్యురాలి గా పని చేసారు. ఈయన ఎంపికై నందుకు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.



# చంద్రబాబు 100 రోజుల పాలనకు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు




**అన్నేరావుపేట, సెప్టెంబర్ 24(నవభూమి):** అన్నేరావుపేటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న నాగేశ్వరరెడ్డి ,వందరోజుల చంద్రబాబు ప్రభుత్వం సాధించిన విజయాలనుద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామ గ్రామాన వెలుగులు తెచ్చిందని విద్యుత్తు కోతలు విద్యుత్ చార్జీల బాదుడు లేదని,చంద్రబాబు పర్యటనలకు పరదాలు లేవని ట్రాఫిక్ అంతరాయాలు లేవని చెట్ల నరికివేతలు అసలే లేవని,మహిళల ఉచిత ప్రయాణం కోసం 1489 కొత్త బస్సులు కొనుగోలు చేశారని,హామీలు అమలు దిశగా ఈ ప్రభుత్వం పయనిస్తుందని, అన్నారు. సుస్థిర పాలన అందిస్తున్న రాష్ట్రానికి 2800 కోట్ల పెట్టుబడులతో గోద్రెజ్ కంపెనీ రాష్ట్రానికి వస్తుందని,రాష్ట్రంలో భారీ విస్తరణ ద్వారా 15 వేల ఉద్యోగాల కల్పనకు హెచ్ సి ఎల్ కూటమి ప్రభుత్వం ఒప్పించిందని,టాటా గ్రూపును ఒప్పించి ఐటీ ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్ ఫుడ్ ప్రాసెసింగ్ రెన్యువబుల్ ఎనర్జీలలో పెట్టుబడులు పెట్టడం,విజయవాడ వరద బాధితులను ఆదుకోవడం,ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా చంద్రబాబు ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయని నాగేశ్వర రెడ్డి అన్నారు.

# కస్తాల అపర్ణ తల్లిదండ్రుల మనోవేదన తీర్చలేనిది

### వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

### ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, సెప్టెంబర్ 24(నవభూమి):** ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కస్తాల అపర్ణ అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి తల్లిదండ్రుల మనోవేదన తీర్చలేనిదని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు నందిగామ మార్చురి వద్ద అపర్ణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, అకాల మరణం చెందిన అపర్ణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుమార్తె మరణం పట్ల తీవ్ర మనోవేదన చెందుతున్న వారి తల్లిదండ్రులను స్వయంగా కలిసి మనోధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సదరు విషయాన్ని మంత్రివర్యులు నారా లోకేష్ కి, సోషల్ వెల్ఫేర్ మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబంలో ఉన్న పిల్లలకు అంబేద్కర్ గురుకులంలో చదివించే బాధ్యత తీసుకుంటామని, గ్రామ వార్డు సచివాలయాలలో కుటుంబ సభ్యులు ఒకరికి ఉపాధి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నేతలతో కలిసి 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అపర్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు.



## ఇది మంచి మనస్సు ఉన్న ప్రభుత్వం

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

- చైర్మన్, కౌన్సిలర్స్ ,అధికారులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో
- పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 24(నవభూమి):** గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి అడ్డుగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్నాడని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారని శ్రీరాం తాతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఒక నియంతను తలపించిందని కాబట్టే ఎన్నికల్లో ప్రజలు సరైనగుణపాఠం చెప్పారని అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలో మిట్టగూడెం గర్ల్స్ హై స్కూల్ వద్ద లిఇది మంచి ప్రభుత్వంలి కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు, స్టిక్కర్లు అంటించారు. అనంతరంవంద రోజుల కూటమి పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని, వంద రోజుల్లో వందకు మించి మంచి పనులు చేసిన ప్రభుత్వం ఇదేనని ప్రజలే కొనియాడుతున్నారని అన్నారు. నాటి వైసీపీ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. యువతకు చదువుతోపాటు ఉద్యోగ భరోసా కల్పించేందుకు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రాష్ట్రాన్ని 2047 విజన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు




చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజా నాయకుడిగా, సేవకుడిగా గుర్తింపు పొందారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ లేకపోతే పెన్షన్లు ఇవ్వలేరన్న వైసీపీ విష ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ నెలలో మొదటి రోజునే 100 శాతం పెన్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇసుకను ఉచితంగా అందించేందుకు నూతన పాలసీ తీసుకురావడం జరిగిందని, నాడు కల్తీ మద్యాన్ని సరఫరా చేసి వందలాది మంది ప్రాణాలను జగన్ రెడ్డి బలితీసుకున్నారని కల్తీ మద్యాన్ని పూర్తిగా అరికట్టామన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ ప్రభుత్వం ఘోరమైన తప్పుదాన్ని చేసిందని, కమీషన్ల కక్కుర్తితో కల్తీ నెయ్యిని కొనుగోలు చేసి మహా అపరాదాన్ని చేసిందన్నారు. తిరుమల శ్రీవారి ఆలయాన్ని వైసీపీ నాయకులు దోచుకున్నారని, హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన వారికి శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప
- కౌతాళంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**కౌతాళం, సెప్టెంబర్24(నవభూమి న్యూస్):** భవిష్యత్ పట్ల ప్రజలకు భరోసా కల్పించే ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వమని, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, శివ మోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం కౌతాళం లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, ఉరుకుంద మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శివ మోహన్ రెడ్డి బిజెపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఏర్పడిన నుండి రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్నది ఎన్డీయే కూటమి ప్రభుత్వమని, ఇది మంచి ప్రభుత్వమన్నారు. ఇది మంచి ప్రభుత్వం! ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించేందుకు 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉందన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని పేర్కొన్నారు. పేదల ఇళ్లల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు సంతృప్తికర పాలన అందుతోందన్నారు. అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజలతో అనిపించు కుంటోందన్నారు. ఈ కూటమి ప్రభుత్వలో నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ మరియు స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన 6 హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందని తెలుగుదేశం జిల్లా కార్యదర్శి కొట్రెష్ గౌడ్ పేర్కొన్నారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. అలాగే ఉరుకుంద సర్పంచ్ టి సురేంద్ర మరియు డమ్మలదిన్నె సర్పంచ్ రమేష్ గౌడ్ స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున స్వామి, మండల అభివృద్ధి అధికారి సుబ్బరాజు, వీఆర్వో ఆనంద్, మరియు ఆదెప్ప టిడిపి కార్యకర్తలు, బిజెపి మండల నాయకులు రామచంద్ర, నబి,జనసేన నాయకులు రాంబాబు, దేవదాస్, ఉపేంద్ర, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



